PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 18, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 09 - మార్చి - 2026 , వెల రూ.5/-

### గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...

## కువైట్, సౌదీలలో ఉద్రిక్తత




- కువైట్ ఎయిర్‌పోర్ట్ ఇంధన ట్యాంకులే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు
- సౌదీలోని రియాద్, ఎయిర్ బేస్‌లపైకి దూసుకొచ్చిన క్షిపణులు
- యుద్ధం మొదలైనప్పటి నుంచి 1300కు పైగా డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్

### బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి పాస్

## అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!




- పశ్చిమ బెంగాల్‌లో 'యువశక్తి' పథకాన్ని ప్రకటించిన మమతా బెనర్జీ
- 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా టీఎంసీ వ్యూహం

### తమిళనాడులో పొత్తుల రాజకీయం..

## విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం




- ఎన్డీయే కూటమిలోకి విజయ్ పార్టీ రావాలని బీజేపీ పిలుపు
- డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలకుండా కలిసి రావాలని సూచన
- స్టాలిన్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న బీజేపీ




### మహిళా సాధికారతే లక్ష్యం మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

- తెలుగింటి ఆడపడుచులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- మహిళా సాధికారతే లక్ష్యంగా తల్లికి వందనం, ఉచిత బస్సు, దీపం-2 పథకాల అమలు
- మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది, పోలీసు శాఖలో 993 మంది మహిళలకు ఉద్యోగాలు
- 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సర్కార్ లక్ష్యం
- మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణీ

### మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్...

# నేనే అంబాసిడర్‌గా ఉంటా

### 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అమరావతిలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ




అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, మిగతా..2లో

### ఆకాశంలో సగం కాదు...

## నింగీ నేలా మీరే

### మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు




- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

- తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు
- రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం
- ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ
- ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిగతా..2లో

### ఆ 160 మంది బాలికల మృతికి

## ఇరాన్ ఆయుధాలే కారణం

- ఇరాన్ పాఠశాలపై జరిగిన దాడిని ఖండించిన అమెరికా అధ్యక్షుడు
- ప్రమాదానికి ఇరాన్ నాణ్యత లేని ఆయుధాలే కారణమని విశ్లేషణ
- యుద్ధంలో సంపూర్ణ విజయం సాధిస్తున్నామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళం ధ్వంసమైనట్లు వెల్లడి
- చర్చలకు సిద్ధమే కానీ ఇరాన్ వైఖరి మారాలన్న అమెరికా ఎన్వాయ్



ఢిల్లీ: ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన ఘోర బాంబు దాడిలో 160 మంది మరణించిన ఘటనపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ దాడితో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి మిగతా..2లో

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

- ద్రౌపది ముర్ము ఆవేదన ఆందోళన కలిగించింది
- భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి
- రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలి
- రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




అమరావతి: భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, మిగతా..2లో

### చిరంజీవి తదితరులకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి




- ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ చిరంజీవి ఎంపిక
- పైడి జయరాజ్ అవార్డుకు ఎంపికైన లోకనాయకుడు కమల్ హాసన్
- అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు నటి జయసుధ ఎంపిక
- దర్శకుడు సింగీతం, నిర్మాత అశ్వినీదత్‌లకు దక్కిన పురస్కారాలు




### ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై

## వివక్ష జరుగుతుంది...

### తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే

#### కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇప్పటికీ మహిళలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...భర్త, తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే అని అన్నారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణమన్నారు.వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి అని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది తండ్రి అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు 'మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 2లో

## త్వరలోనే తెలంగాణలో

# ఉచిత స్కూటీలు

### విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ

- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను మిగతా..2లో

## - కేసీ కెనాల్ క్రింద ఆరుతడి పంటలకు చివరి తడి నీరు ఇప్పించండని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి కి రైతుల వినతి



నంద్యాల, నేటి శుభోదయ ::: ప్రభుత్వం చెప్పిన విధంగానే కేసీ కెనాల్ క్రింద ఆయకట్టు రైతులం ఆరుతడి పంటలే సాగు చేసుకున్నామని, పొలంకు చివరి తడి నీరు పెడితే పంట చేతికి వస్తుందని, లేకుంటే పంట ఎడిపోయి తీవ్రంగా నష్టపోతామని, ఆరుతడి పంటలు కాపాడాలని పాములపాడు మండల రైతులు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డికి విన్నవించారు. ఆదివారం పాములపాడు, ఎర్రగూడూరు, శాంతి నగరం, కంబాలపల్లె, రుద్రవరం, తదితర గ్రామాల రైతులు రుద్రవరం గ్రామం వద్ద మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి తమ గోడు వివరించారు. పాములపాడు మండలం మీదుగా అలగనూరు రిజర్వాయర్ కు వెళ్లే కర్నూలు- కడప ( కేసీ కెనాల్) కాలువ క్రింద ఆయకట్టు భూముల్లో మొక్కజొన్న, మినుములు, పెసర, జొన్న, తదితర ఆరుతడి పంటలు సాగుచేసుకున్నామని, చివరి తడి నీరు పొలంకు అందించకుంటే ఎండిపోతుందని, పంట చేతికి రాదని, ఎక్కువ నష్టపోతామని, పంటలు కాపాడెందుకు కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయించాలని కెనాల్ క్రింద ఆయకట్టు రైతులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డిని కోరారు.దీంతో వెంటనే స్పందించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి కేసీ కెనాల్ ఈ ఈ ప్రతాప్ దృష్టికి రైతుల కష్టం ఫోన్ ద్వారా వివరించారు. రైతుల ఇబ్బందిపై కేసీ కెనాల్ ఈ ఈ ప్రతాప్ స్పందించి పాములపాడు మండలం నుంచి అలగనూరు రిజర్వాయర్ కు వెళ్లే కాల్వకు నీటి విడుదలకు అంగీకరించి నీరు విడుదల చేయించారు. దీంతో పాములపాడు మండల పలు గ్రామాల రైతలు కురువ రమేష్, గాండ్ల సాయి, కురువ వెంకటేశ్వర్లు, హనుమంతు, మల్లికార్జున, ఈశ్వరయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.


## - జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ

**- సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ చిన్న పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ సీనియర్ జర్నలిస్టులుదరఖాస్తు చేసుకోండి**

**- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

అనంతపురం, నేటి శుభోదయ ::: సత్యసాయి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వివిధ పత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు లందరికీ మిత్రులకు రెండో విడతలో ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందనివర్కింగ్ జర్నలిస్టులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలన్న లక్ష్యంతో రెండో విడత ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో పంపిణీ చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు.ఇప్పటికే మొదటి విడత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింద ని మరికొంతమంది వర్కింగ్ జర్నలిస్టు ఇవ్వాలన్న లక్ష్యంతో రెండో విడత కూడా హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.రెండో విడత సత్యసాయి జిల్లాలోని హిందూపురం పుట్టపర్తి ధర్మవరం మడకశిర కదిరి పుట్టపర్తి రాప్తాడు తదితర నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులందరూ అప్లై చేసుకొనవచ్చుననివర్కింగ్ జర్నలిస్టులు అందరూఅన్ని పత్రికలో పనిచేస్తున్న ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా ఫోటోగ్రాఫర్లు కెమెరామెన్లు సీనియర్ జర్నలిస్టులు యూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్నటువంటి వారికి ఇవ్వాలని నిర్ణయించామని మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఈనెల13 వ తారీకు సాయంత్రం 5:00 లోపు అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక ప్రధాన కార్యాలయంలో సప్తగిరి సర్కిల్ అనంతపురం వారి పేర్లు ఆధార్ కార్డు మీడియా ఐడి కార్డు జిరాక్స్ కాపీలు ఇచ్చి నమోదు చేసుకోవాలని మచ్చా విజ్ఞప్తి చేశారు. కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఉచిత హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లాలోఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆసక్తి గలవారు ఈ అడ్రస్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సెల్ నెంబర్ 9849152149 7386958666, డి రాజగోపాల్ సీనియర్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి సెల్ నెంబర్ 9705444590, కే విజయరాజు కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ కోడిమి జర్నలిస్టు కాలనీ అనంతపురం సెల్ నెంబర్ 9490062555. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ పేరుతో నమోదు చేసుకోవాలి అని తెలిపారు.


## కాకినాడ లో11న జరిగే వైఎస్ఆర్సిపి రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం చేయండి: రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్.



గోకవరం-నేటిసుబోదయ. :ఈనెల 11వ తేదీన కాకినాడ సూర్య కళామందిర్ లో వైఎస్ఆర్సిపి ఎస్సి విభాగం రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశం జయప్రదం చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సెక్రటరీ తోలేట్ రాంప్రసాద్ పిలిపినిచ్చారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబుఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శిలు. జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, వివిధ విభాగాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హాయంలో జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గానికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గాల అభ్యున్నతికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీలు పై దాడులు పెరిగాయని అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ఎస్సీ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని రాంప్రసాద్ కోరారు.

## పార్లమెంట్ లో ఎన్ డి ఏ పక్షం త్రి లైన్ విఫ్ జారీ

**- సోమవారం ఢిల్లీలోనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: భారత పార్లమెంట్ లో సోమవారం ఎన్ డి ఏ పక్షం త్రి లైన్ విఫ్ జారీ చేసింది. పార్లమెంట్ లో ముఖ్య మైన, ఓటింగ్, బిల్లుల ఆమోదం కోసం జరిగే పార్లమెంట్ సభ్యుల ఓటింగ్ చాలా ముఖ్యం కావడంతో ఎన్ డి ఏ భాగస్వామ్య పక్షం ఎంపీలు 100 శాతం హాజరుకావాలని ఎన్ డి ఏ పక్షం త్రి లైన్ విఫ్ జారీ చేసింది. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ పార్లమెంట్ సభ్యులు 100 శాతం సోమవారం లోక్ సభలో హాజరు కావాలని ఆదేశాల జారీ చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో సోమవారం డోన్ నియోజకవర్గం కొత్త బురుజుల గ్రామంలోని సీఎం సభకు కాకుండా పార్లమెంట్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు అవుతున్నామని ఆదివారం చెప్పారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిపిన సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్




నేటి శుభోదయ 8 పల్నాడు జిల్లా కారంపూడి : మండలం కేంద్రమైన కారంపూడిలో స్థానిక సెయింట్ జోన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా శనివారం రోజు జరిగింది. స్కూల్ కస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా టీచర్లని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగయుగాలు చరిత్రలు దరిద్రుతి స్త్రీ సృష్టికి జీవం పోసింది ఒక స్త్రీ ఆమె మనవడు లేకుండా జననం లేదు అని విద్యార్థులకు తెలియపరిచారు. మహిళా టీచర్స్ వాళ్ళ చేత కేక్ కట్ చేపించారు. ఈ స్కూల్లో ఎక్కువమంది మహిళ టీచర్ల ఉండటం ఎంతో గర్వంగా ఉందని అన్నిరంగంలో మహిళలపై స్థానం ఉండాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తి - వీరనారి ఝాన్సీ లక్ష్మి భాయ్ ఆదర్శం

**-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి**

విజయవాడ, మార్చి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్ఫూర్తి వంతంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఝాన్సీలక్ష్మీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. కార్యదర్శి హేమలత, ఉపాధ్యక్షురాలు మంజుల దేవి, ఎన్టీఆర్ జిల్లా అదయక్షురాలు రేణుక అదే విధంగా రాష్ట్రం వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కే. ఆర్. సూర్యనారాయణ మాట్లాడుతూ ఇదంతా మహిళల విజయమని కేవలం వెనుకబడిన ఆలోచనలకు స్త్రీలు పరిమితం కాకూడదని ఎంతో శ్రమకు ఓర్చి తమ ఉద్యోగ సంఘ మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా పనిచేస్తారని ఈ సభ నిరూపించిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి అన్నారు.




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఝాన్సీ లక్ష్మి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సంఘ జండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారంలో గురువులు సూర్యనారాయణ సలహాలు సూచనల మేరకు ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ముందుగా కమిటీ సభ్యులతో సమస్యలను చర్చించి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ముఖ్యఅతిధి గా పాల్గొన్న డాక్టర్ కీర్తి బొల్లినేని మాట్లాడుతూ మహిళలు సాధించినది ఈ శతాబ్దంలో చాలా ఉందని, కానీ ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని వారు సాధికారతను నిరూపించుకోవాలని తెలిపారు. విశిష్ట అతిథి రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ కాశీభట్ల అంజన దేవి మాట్లాడుతూ మహిళా ఉద్యోగస్తులను ఉద్దేశించి వారికి చట్టం కల్పించిన అనేక రక్షణలను గురించి సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాలాల్లో భాగంగా వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రను అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి పోషించి ఎంతో రక్తి కట్టించారు. కార్యక్రమాల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అన్నిటిని ఉద్యోగస్తులైన మహిళలు వారి పిల్లలే అభినయించి వేడుకలు విజయవంతం చేశారు.




# ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకు మహిళ సాధికారతే మా అందరి లక్ష్యం

**- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన మహిళలను సన్మానించిన.ఎమ్మెల్యే రాము,మహిళా నేతలు**


**-మహిళమ్మ తల్లులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే రాము**

**-గుడివాడలో భవిష్యత్తును మార్చుకోవాలనుకునే అక్క చెల్లెమ్మలకు....నా తోడ్పాటు ఉంటుంది: ఎమ్మెల్యే**

**-ఆడపిల్లల జీవితాల్లో తల్లిదండ్రులు విలన్లు కావద్దు... వారి వికాసానికి ప్రోత్సహిద్దాం:ఎమ్మెల్యే**

**-నా జీవితంలో నేను చూసిన స్ట్రాంగ్ ఉమెన్ నా తల్లి శాంతమ్మ....ఆవిడ పట్టుదల నాకు ఎప్పుడూ గర్వకారణం: ఎమ్మెల్యే రాము**

**-మహిళల ప్రగతి కోసం సీఎం చంద్రబాబు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు:మహిళా నేతలు**






గుడివాడ మార్చ్ 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అన్న ఎన్టీఆర్ నుండి సీఎం చంద్రబాబు నాయకత్వం వరకు మహిళ సాధికారతే మా అందరి లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. భవిష్యత్తు మార్చుకోవాలని ముందుకు వచ్చే మహిళలమ్మ తల్లులకు తన తోడ్పాటు ఉంటుందని సభ వేదికగా ప్రకటించారు.ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గుడివాడలో ఘనంగా జరిగాయి. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మహిళా అధికారులు, మహిళ నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొని... వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన మహిళలను సన్మానించారు.ముందుగా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాలు, ప్రభుత్వ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే రాము పరిశీలించారు.ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ మహిళమ్మ తల్లులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు.అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా మహిళలు ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదిగారన్నారు. ఆడపిల్లల జీవితాల్లో తల్లిదండ్రులు విలన్లు కావద్దని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే రాము వారి వికాసానికి మనందరం సహకరిద్దామన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లో బాల్య వివాహాలను ఉపేక్షించనని మా దృష్టికి వస్తే వాటిని అడ్డుకొని తీరుతానని సభ వేదికగా ఆయన ప్రకటించారు. నా జీవితంలో నేను చూసిన స్ట్రాంగ్ నా తల్లి అని పేర్కొన్న ఎమ్మెల్యే రాము మా పెళ్లి విషయం తో పాటు అనేక సందర్భాల్లో ఆవిడి పట్టుదల చూస్తే తనకు ఎంతో గర్వంగా ఉండేది అన్నారు. మహిళలను ప్రోత్సహించడంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని నా వ్యక్తిగత జీవితంలో భార్యా పిల్లల ఎదుగుదలకు తన వంతు సహకారం అందించినట్లు చెప్పారు. మహిళలు పాత చింతకాయ పచ్చడి లాంటి ఆలోచనలు వదిలేయాలని, కాలానికి అనుగుణంగా మారితే మన జీవితాల్లో చైతన్యం రావడంతో పాటు మార్పులు చూడవచ్చున్నారు. హక్కుగా భావించి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన లేమితో తల్లిదండ్రులు అనాలోచితం నిర్ణయాలు తీసుకోవద్దని, ఆడపిల్లలను బాగా చదివించి వారి కాళ్ళ మీద నిలబడే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ సూచనలతో బాలికలను ప్రోత్సహించేలా పాఠ్యపుస్తకాల్లో అనేక మార్పులు కూడా చేసినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. డి ఎల్ డి ఓ సునీత శర్మ మాట్లాడుతూ సమాజంలో అమానుషాలకు అడ్డుకట్ట వెయ్యడంలో అందరు సహకరించాలనీ విజ్ఞప్తి చేశారు. సమానత్వంతో ముందుకు సాగే మహిళలకు పురుషులు తమ సహకారం అందించాలన్నారు.మహిళా నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో అవమానకర ఘటనలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహం ఎనలేనిదనీ మహిళా నేతలు ధన్యవాదాలు చెప్పారు.అనంతరం గుడివాడ నియోజకవర్గ పరిధిలో వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన మహిళలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మహిళా అధికారులు, మహిళా నేతలు, కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక నిత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని మహిళలు, నాయకులు లైవ్ స్క్రీన్ లో తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సునీత శర్మ,టిడిపి మహిళా నేతలు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, యార్లగడ్డ సుధారాణి,కొల్లి రమ్య, గొర్ల శ్రీలక్ష్మి,తూము పద్మజ , సిరిపురపు తులసిరాణి ,మాదాల సునీత ,వేమూరి సుజాత, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి,దానేటి సన్యాసిరావు,కార్పొరేష్ డైరెక్టర్లు మజ్జాడ నాగరాజు,గోకవరపు సునీల్,జనసేన నాయకులు సాయన రాజేష్,టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు,వంగపండు ఆదినారాయణ , ఎండిఓ విష్ణు ప్రసాద్ ,గుడివాడ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు ,పెద్ద సంఖ్యలో మహిళలు, సీడీపీఓ, ఐసిడిఎస్,తదితర ప్రభుత్వ శాఖల మహిళా అధికారులు,మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డ్ అందుకున్న

**పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్**

నేటి శుభోదయ 8 మార్చి పలనాడు జిల్లా దుర్గి :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్(అలియాస్ (ప్రసాదరావు) కు మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డు వచ్చిందని ఆయన పత్రిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం





మార్కాపురం జిల్లా కేంద్రంలోని గోళ్ళ సత్యనారాయణ కళ్యాణ మండపం నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలకు, పురుషులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హైదరాబాద్ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పివిపి అంజని కుమారి,గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డుతోపాటు మెమోశీటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరములు నుండి సామాజిక కార్యకర్తగా, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా, ప్రస్తుతం పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజలకు ఉచితంగా నేను అందిస్తున్నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు అందజేసినందుకు గొట్టిముక్కల చెన్నకేశవులకు, ఇ.అంజని కుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని,సమాజంలో మరింత ఎక్కువ సేవలు అందించటానికి నాలో ఉత్సాహం కలిగించిందని, బాధ్యతను కూడ పెంచిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి స్వచ్ఛందంగా సేవలందిస్తున్న , డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కు ఈ అవార్డ్ రావడం పట్ల దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు పేరపోగు జార్జి, గురజాల అప్పారావు,పరిమళ్ళ రాజారావు, సైకం కృష్ణారెడ్డి,మాచవరపు నాగేశ్వరరావు,సిద్ధెల బాబురావు కొరదల జ్యోతి, రమణ, షేక్ జహీరా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

నేటి శుభోదయ 8 పల్నాడు కారంపూడి :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కారంపూడి



ఎంఆర్పిఎస్ నాయకులు కోట దాసు మాదిగ నాడు మహిళా విద్య కోసం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే గారు చేసిన పోరాటం.. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ - మాతృశ్రీ రమాబాయి అంబేద్కర్ గారు చేసిన త్యాగం.. దేశాభివృద్ధిలో దళిత గొంతుకను వినిపించిన బాబు జగ్జీవన్ రామ్ గారి అలుపెరగని కృషి.. నేటి మహిళా లోకానికి ఆదర్శం! నాడు ఆ



మహనీయులు ఏ ఆశయాల కోసమైతే పోరాడారో.. నేడు అదే స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని, సామాజిక న్యాయం కోసం ఉద్యమ బాట పట్టిన "అభినవ అంబేద్కర్ - పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ" అన్న గారి పోరాటమే మాకు నిరంతరం స్ఫూర్తి! ఆ మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా.. మహిళా లోకానికి మరియు రాష్ట్ర ప్రజలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## మహిళా హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి: కూనవరంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కూనవరం, మార్చి 8: (నేటి శుభోదయం ) :మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, తమ హక్కుల పరిరక్షణ కోసం చైతన్యంతో ఉద్యమించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కూనవరం మండల కేంద్రంలోని కోతులు గుట్ట ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా యు.టి.ఎఫ్ అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ, మరియు ప్రజా ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎం. విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం మహిళా చైతన్యాన్ని చాటిచెప్పింది. హక్కుల సాధనే లక్ష్యం కావాలి: జీసీడీఓ కవిత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీసీడీఓ అధికారి ఎం. కవిత మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళా హక్కుల పరిరక్షణలో ప్రతి మహిళా మణి ముందుండి నడవాలని, అప్పుడే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.జెడ్పీటీసీ గుజ్జా విజయ మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలోనూ మహిళలు ఇంకా ఇంటి గడప దాటడానికి సంకోచిస్తున్నారని, ఆ పరిస్థితి మారాలని కోరారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలు, రాజకీయ, సామాజిక అంశాలపై మహిళలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేయాలని ఆమె ఆకాంక్షించారు. మహిళా దినోత్సవ విశిష్టతపై చైతన్యం యు.టి.ఎఫ్ మహిళా కార్యదర్శి ఎం. ప్రమీల అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క చారిత్రక నేపథ్యాన్ని మరియు దాని ఆవశ్యకతను వివరించారు. దశాబ్దాలుగా మహిళలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు కొన్ని హక్కులను అనుభవిస్తున్నామని, భవిష్యత్ తరాల కోసం ఈ పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మహిళా లోకం పెద్ద సంఖ్యల ఐద్వా మండల అధ్యక్షురాలుసుధారాణి అంగన్వాడీ సంఘం మండల అధ్యక్షురాలు తెల్లం ముత్తమ్మ, కార్యదర్శి లక్ష్మి ప్రసన్న ఎండీఎం వర్కర్స్: అధ్యక్షురాలు మండకం భద్రమ్మ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్. స్వరాజ్యం, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి ఆరోగ్య శాఖ: ఆరోగ్య కార్యకర్తలు రాధా, వెంకటమ్మ ఉపాధ్యాయులు: శాంతి, దుర్గ, కుమారి తదితరులు పాల్గొన్నారు

## వాగ్దేవి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు అంతర్జాతీయ స్థాయికి ఎంపిక



యాడికి మార్చి 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని వాగ్దేవి హై స్కూల్ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ అబాకస్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ఇంటర్నేషనల్ లెవెల్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ పోటీలలో జూనియర్ లెవెల్2 విభాగంలో కె. గంగభవిష్య చాంపియన్‌గా నిలిచి ఫస్ట్ ప్రైజ్ సాధించింది. అలాగే వాల్యూమ్2 విభాగంలో కె. మనోజ్ఞ, వాల్యూమ్4 లో ఎస్. నరేష్, వాల్యూమ్5 లో వి. అక్షితలు ఫస్ట్ ప్రైజ్‌లు సాధించారు. ఫస్ట్ ప్రైజ్ సాధించిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ ₹5000 నగదు బహుమతి అందజేశారు.అదేవిధంగా స్టార్ జూనియర్ లెవెల్2 విభాగంలో ఎన్. నిత్యశ్రీ, వాల్యూమ్4 విభాగంలో ఎస్. శ్రీ గౌతమ్లు థర్డ్ ప్రైజ్‌లు సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు అందరూ ఇంటర్నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన కోచ్ రాధ ను, అలాగే పాఠశాల కరెస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద రెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందించి కొనియాడారు...

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

**–కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



మచిలీపట్నం: మార్చి 8 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) :ఈ నెల 9వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవచ్చుతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ఎవవనెసి.ఎఐ.ఆజి.బిజివిభిఅఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీతో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యథా విధంగా జరుగుతాయి కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలసిందిగా కలెక్టర్ కోరారు.

## నేడు శుభోదయ, చిత్తూరులో నగిరి.ప్రెస్ నోట్

**పుత్తూరు మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం**



– నేటి శుభోదయ :పుత్తూరు మున్సిపాలిటీలో కమిషనర్ డి. వి. నాగేశ్వర రావు గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను గౌరవించే సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాకర్ అసోసియేషన్ గుణశేఖర్ , మాధవయ్య నాయుడు, నరసింహులు వారి తదితరుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనిడివిన్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొని జయప్రదం చేశారు.. అలాగే ఎంపీడీఓ శ్రీదేవి గారు మరియు వారి సిబ్బంది కూడా హాజరై మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ప్రతిరోజు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని గుర్తించి వారికి శాలువాలు మరియు సత్కారంతో అల్పాహారం అందచేశారు. అధికారులు మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం మరియు పరిశుభ్రత కోసం మహిళా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికుల పట్ల గౌరవం మరియు కృతజ్ఞతను తెలియజేసే మంచి సందేశం సమాజానికి చేరింది. కమీషనర్ పుత్తూరుపురపాలకసంఘం

## కాకినాడ లో11న జరిగే వైఎస్ఆర్సిపి రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం చేయండి:

**నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బులా అబ్బులు.**



గోకవరం- నేటిశుభోదయ. :ఈనెల 11వ తేదీన కాకినాడ సూర్య కళామందిర్ లో వైఎస్ఆర్సిపి ఎస్సి విభాగం రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశం జయప్రదం చేయాలని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు బులా అబ్బులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం గోకవరం సంజీవయ్య నగర్ నందు గోకవరం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు బిజ్జ రాజు ఇంటి వద్ద 11వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయిలో సమావేశం గురించి గోకవరం మండలం ఎస్సి నాయకులు సమావేశం నిర్వహించి, చర్చించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబుఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు. జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ విభాగాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హాయంలో జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గానికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గాల అభ్యున్నతికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీలు పై దాడులు పెరిగాయని అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ఎస్సీ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ అంబటి అబ్రహం,గోకవరం టౌన్ ఎస్సి సెల్ అధ

## బెంగళూరులో సినీ హీరో ఎన్టీఆర్ క్రేజ్



బెంగళూరు, నేటి శుభోదయ ::: ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వెళ్లిన సినీ హీరో ఎన్టీఆర్‌ను చూడటానికి దారిపొడవునా నిల్చొని 'సీఎం, సీఎం', టైగర్, టైగర్ అంటూ నినాదాలు చేసిన ఆయన అభిమానులు. బెంగళూరులో ఎన్టీఆర్ క్రేజ్, రోడ్ల వెంట బారులు తీరిన ఫ్యాన్స్, 5 కి.మీ. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరు పర్యటన అభిమానుల సందడితో హోరెత్తింది. మహాదేవపురలోని కిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తారక్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎయిర్‌పోర్ట్ నుంచి కార్యక్రమ స్థలం వరకు ఎక్కడ చూసినా అభిమానులే కనిపించగా "టైగర్" అంటూ నినాదాలతో స్వాగతం పలికారు. అభిమానుల తాకిడి కారణంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఏర్పడ్డాయి. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ళి7:44ూవీ, 3/8/2026ౌ +91 90004 38426: బెంగళూరు, నేటి శుభోదయ

## "మహిళలంతా సాధించుకున్న చట్టాల అమలుకై ఉద్యమించాలి." ఐ.పద్మ (ఐద్వా జిల్లా కార్యదర్శి)



ఎటపాక, మార్చి - 8: ( శుభోదయం) ఎటపాక: ఆదివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో నెల్లిపాకలో ఐద్వా ఎటపాక మండలం అధ్యక్షులు జి.కమల, అంగన్వాడి ఎటపాక ప్రాజెక్టు అధ్యక్షులు జి.సుశీల అధ్యక్ష వర్గంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళా హక్కుల కోసం గళమెత్తిన రోజు, మహిళలందరికి స్ఫూర్తినిచ్చే రోజు అని అన్నారు. మహిళా దినోత్సవం ఏర్పడి 11 6 ఏళ్ళు అవుతుందని, మహిళలపై అణిచివేత దోపిడీ పీడన పోలేదని, ఇంకా మహిళా సాధికారత ఆమడ దూరంలో ఉంది అని ఆమె అన్నారు. నయ ఉదారవాద విధానాలు అనుసరిస్తున్న గత మూడు దశాబ్దాలుగా మహిళ బతుకు మారలేదు సరికదా దిగజారిందని అన్నారు. మహిళ దినోత్సవం జరపడానికి అసలైన కారణం మహిళల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, వారి హక్కుల కోసం పోరాటం చేసినటువంటి రోజు అని అన్నారు. 1910లో కోపెన్ హాగెన్ లో, సోషలిస్ట్ మహిళా రెండో అంతర్జాతీయ మహాసభల్లో, మహిళల సమస్యలపై దృష్టి సారించేందుకు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. ఆనాటి నుండి సమానత్వం కొరకు, శ్రమ దోపిడికి, పీడనకు వ్యతిరేకంగా, మహిళలకు ఓటు హక్కు కొరకు మహిళా దినోత్సవం జరుపుకోవాలని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల మహిళలు సమస్యలు పరిష్కారించాలని మహిళలు తిరగబడుతున్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని అన్నారు. అలాగే ఎన్నడూ లేనంతగా ధరలు పెరిగాయని, దీనితో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఆరోగ్య రక్షణ పై పెరిగిన ఖర్చులు. సరైన ఆరోగ్య వ్యవస్థ లేకపోవడం, అలాగే ఆధిక శాతం ప్రజలు వారి విద్య, వైద్యం కోల్పోవటం జరుగుతుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, అలాగే మహిళపై గృహంస కూడా విపరీతంగా పెరిగిందని, స్త్రీలు కనీస వేతనాలు, ఉపాధి హామీ, ఉద్యోగ భద్రత, హింసలేని సమాజం కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆర్థిక అసమానతలు మాత్రమే కాక సామాజిక అసమానతలు కూడా స్త్రీలను రెండో పౌరుల స్థానానికి నెట్టివేశాయని, కుటుంబ నిర్వహణ, భద్రత లేకపోవడం, ఇంటి పని, బిడ్డల పెంపకం ఇంకా చాలా పనులు మహిళలు చేస్తున్నారని అన్నారు. అలాగే మాటల్లో కాకుండా చేతల్లో సమానత రావాలని, ఎలాంటి నిబంధనలు లేకుండా స్త్రీలకు హక్కులు కల్పించిన మొదటి దేశం సోవియట్ రష్యా అని, ఆ తర్వాత అన్ని దేశాల్లో అమలయ్యాయన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు అతి తక్కువ వేతనాలకే పనిచేస్తున్నారన్నారు. ఆస్తి హక్కు అమలు కొరకు, స్త్రీలపై హింస లేని సమాజం కొరకు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు కూడా ఆమోదం పొందడం లేదని అన్నారు. మహిళా అభివృద్ధి అంటే అది సమాజ అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మాధవి, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి బి.సూర్యకుమారి, ఐద్వా ఎటపాక మండల కమిటీ సభ్యులు సా.వీరమ్మ, కొర్సా లక్ష్మి, వి.నాంచారి తదితరులు పాల్గొన్నారు



## మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే సమాజ అభివృద్ధి

**–మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి, మార్చి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :మానవ జాతి మనుగడకు ప్రాణం పోసే స్త్రీలు సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింతగా రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గతంలో మహిళలకు సరైన ప్రాధాన్యత లేకపోయినా, స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుంచి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సంక్షేమానికి కొత్త దిశలు తెరుచుకున్నాయని, మహిళల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఏ రంగంలోనైనా తాము బలహీనులమనే భావనను దరిచేరనీయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మహిళలకు పిలుపునిచ్చారు. 1996 నుంచి డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు రూ.328 కోట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలవుతోందని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. త్వరలోనే రాష్ట్రానికి వెయ్యి నూతన బస్సులు రానున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఉచిత గ్యాస్ పథకం, "తల్లికి వందనం" పథకం కింద 69 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉగాది నాటికి ఒక లక్ష ఇళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 2029 నాటికి 18 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందజేయనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ సాధికారతకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, 2029 నాటికి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా జనాభా వృద్ధిని ప్రోత్సహించేందుకు మరో బిడ్డకు జన్మనిస్తే రూ.25 వేల ప్రోత్సాహక బహుమతి అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసినట్లు మంత్రి తెలిపారు.మహిళలకు సన్మానం చేసిన మంత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను మంత్రి అచ్చెన్నాయుడు శాలువాలు, గుర్తింపు చిహ్నాలతో సన్మానించారు. మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. సబ్సిడీపై ఉపకరణాల పంపిణీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పలువురు లబ్ధిదారులకు సబ్సిడీపై ఉపకరణాలను పంపిణీ చేశారు. రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందే వారికి ఇలాంటి పథకాలు ఆర్థికంగా ఎంతో సహాయపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-మంత్రి కందుల దుర్గేష్**

**-ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం:మంత్రి కందుల దుర్గేష్**

**-2026-27 నాటికి 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి దుర్గేష్**






విజయవాడ, మార్చి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మహిళా శక్తిగా ఎదిగిన ప్రతి ఒక్క మహిళకు, రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు, గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు అనిత, సవిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, గుంటూరు జిల్లా కలెక్టర్ అన్సారియాలతో కలిసి పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ మహిళా శక్తిని కొనియాడారు. అంతకు ముందు సభా ప్రాంగణానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత శక్తిని పెంచే విధంగా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేడు నవ్యాంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరూ తమ కాళ్ళ మీద తమ నిలబడేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు..మహిళలకు వెన్నుదన్ను గా నిలిచిన నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. సెర్ప్, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన రుణాలతో ఎంట్రపెన్యూర్‌లుగా ఎదిగిన మహిళల ఆడియో-వీడియో ప్రదర్శనను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. 2024-25లో ఇప్పటికే లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాం. 2026-27 నాటికి ఈ సంఖ్యను 5 లక్షలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 38 వేల కోట్ల రూపాయల భారీ ఆర్థిక సహకారాన్ని అందించింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నాం. పేద మహిళల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చిన్న వ్యాపారులకు, సాధారణ మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తోందని సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా మహిళలకు ఒనగూరిన లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు. వచ్చే ఎన్నికల నాటికి సగం మంది మహిళలు రాజకీయ పదవులను పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో వేగంగా దూసుకుపోతోందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, తద్వారా రాష్ట్రం బలోపేతం అవుతుందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలందరూ అందిపుచ్చుకుని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## 'కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళలకి ప్రతి రంగంలోనూ పెద్దపీట వేస్తుంది..'

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే 'బత్తుల'**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);'కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళలకి ప్రతి రంగంలోనూ పెద్దపీట వేస్తుందని, రానున్న రోజుల్లో రాజకీయంగా వారికి మరింత ప్రాధాన్యత లభించడం ఖాయమని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు..అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో డి.ఆర్.డి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహిళా దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బలరామకృష్ణ మాట్లాడుతూ.. మహిళా మూర్తులు గొప్పతనాన్ని చాటి చెబుతూ ఈ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళలకి ప్రతి రంగంలోనూ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచంలో ఉన్నటువంటి మహిళలందరికీ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ఉద్యోగులు, మహిళలు, వీరితోపాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి దీవెనలతో ప్రజలందరికీ శుభాలు కలగాలి

**– జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్**



గుడివాడ, మార్చి 8 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) స్థానిక టిట్కో కాలనీలో శ్రీ సంపత్ వినాయక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మండల రాజేష్ పాల్గొన్నారు. గుడివాడ జనసేన నాయకులు, ఆలయ వ్యవస్థాపకులు. ఉంగరాల వెంకట శేషగిరిరావు ఆహ్వానం మేరకు టిట్కో కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సందు పవన్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొలిత ఆలయ అర్చకులు పూర్ణకుంభ తో మండల రాజేష్ కి ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి కండువాన వేసి ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా మండలి రాజేష్ మాట్లాడుతూ.. దేవదేవుడు విఘ్నేశ్వరుడు. కరుణకటాక్షాలు సకల జనులపై ఉండాలని. ఆలయ నిర్మాణ దాత శేషగిరి అంటే తనకెంత ప్రత్యేక అభిమానమని. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో గుడివాడ నుండి గాజువాక పిఠాపురం నియోజకవర్గాల్లో ప్రచార నిమిత్తం వచ్చినప్పుడు తనని కలిశాడని అప్పటినుండి శేషగిరి అంటే తనకు ఎంతో ఇష్టమని నేడు ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ విఘ్నేశ్వరుడి ఆలయాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందని రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికపాటి శివశంకర్, కైకలూరు నియోజకవర్గ నాయకులు, ఆంధ్రప్రదేశ్ లేబర్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లగోపుల చలపతి, జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్, గుడివాడ పట్టణ నాయకులు.. బురిడీ శాంతి నాయుడు, చింత సతీష్, కొక్కు సురేష్, వంగలపూడి రాము, కందికొండ దుర్గ, మోగసాల ఆదినారాయణ, కొల్లూరి కిరణ్, గెడ్డం శ్రీను, ఒరుపులు శ్రీను, బాగి సుమంత్, శ్రీరామ్, దొరబాబు, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





## శ్రీ లక్ష్మీ అమ్మవారికి జూలకంటి ప్రత్యేక పూజలు..!



దుర్గి: ఆర్ సి ఇన్చార్జి మార్చి 8; నేటి శుభోదయ :దుర్గి మండలం, అడిగొప్పల గ్రామంలో కొలువుదీరిని పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి వారి 79వ వార్షిక తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున తరలివస్తున్న భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులకు తావివ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు వేదాశీర్వచనలు అందించి, ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## .బాపట్ల పురపాలక సంఘం

**గత 2 రోజులుగా జరుగుచున్న ఉప్పరపాలెం రైల్వే గేట్ దగ్గర త్రాగునీటి పైప్‌లైన్**

**లీకేజీ మరమ్మత్తు పనులను కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఈ రోజు ఉదయం స్వయంగా పరిశీలించారు.**



బాపట్ల నేటి శుభోదయమార్చి 8 :ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి నిన్న రాత్రి నుండి అత్యవసరంగా చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిని కమిషనర్ గారికి వివరించారు. లీకేజీ కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకొని రాత్రి వేళలలోనే వేగంగా మరమ్మతు పనులను చేపట్టినట్లు తెలిపారు. కమిషనర్ ఇంజినీరింగ్ సిబ్బందికి కొన్ని సూచనలు చేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పైప్‌లైన్ లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పైప్‌లైన్లను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ చల్లా శ్రీనివాసరావు మరియు ఇంజనీరింగ్ సిబ్బంధి ఉన్నారు.




## చెరువు ఉప్పరపాలెం గ్రామంలోని దేవస్థానం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో

**బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి**



బాపట్ల నేటి శుభోదయమార్చి 8 :బాపట్ల జిల్లా బాపట్ల మండలం చెరువు ఉప్పరపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామివారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట, కధ్వజస్తంభ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి.......

## కాకినాడ లో11న జరిగే వైఎస్ఆర్సిపి రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం చేయండి: రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్.



గోకవరం-నేటిసుబోదయ. :ఈనెల 11వ తేదీన కాకినాడ సూర్య కళామందిర్ లో వైఎస్ఆర్సిపి ఎస్సి విభాగం రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశం జయప్రదం చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సెక్రటరీ తోలేట్ రాంప్రసాద్ పిలిపినిచ్చారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబుఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శిలు. జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, వివిధ విభాగాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హాయంలో జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గానికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గాల అభ్యున్నతికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీలు పై దాడులు పెరిగాయని అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ఎస్సీ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని రాంప్రసాద్ కోరారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన వివేకానంద స్కూల్ విద్యార్థిని




యాడికి మార్చి 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శు భోదయ తెలుగు దినపత్రిక : ఆదివారం హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి గణిత పోటీలో మొదటి బహుమతి కైవసం చేసుకున్న శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థిని. స్థానిక కోనరోడ్ నందు గల శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థిని ఎస్ షాహీన్ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయిల వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ లో షాహీన్ 5000 రూపాయల ప్రైజ్ మనీ తో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ రంగారెడ్డి ప్రకటన లో తెలిపారు. షాహీన్ సాధించిన ఈ విజయం పట్ల శ్రీ వివేకానంద హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ శైలజ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు....

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యం

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



బాపట్ల నేటి శుభోదయమార్చి 8:మహిళా సాధికారత కేవలం నినాదం కాదని, అది ప్రతి ఇంటి అభివృద్ధికి మూలమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ గారితో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను వారు క్షుణ్ణంగా పరిశీలించి, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గారితో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### ఎమ్మెల్యే గారి ప్రసంగంలోని ముఖ్య అంశాలు:

ఈ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మదర్ థెరిసా సేవా దృక్పథం, ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం, కల్పనా చావ్లా వంటి వారి అచంచలమైన కృషి మనందరికీ ఆదర్శం. శాంతి రంగంలోనైనా, అంతరిక్ష పరిశోధనల్లోనైనా మహిళలు తమదైన ముద్ర వేశారు. నేడు మన భారత రాష్ట్రపతి గౌరవనీయ శ్రీమతి ద్రౌపది ముర్ము ఒక సామాన్య నేపథ్యం నుండి వచ్చి, దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించడం భారత నారి శక్తికి, ప్రజాస్వామ్య గొప్పతనానికి నిలువెత్తు నిదర్శనం" అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ప్రతి మహిళా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి. మహిళలు కేవలం గృహిణులుగా మాత్రమే కాదు, పాలకులుగా, శాస్త్రవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, "అమ్మ ఒడి" నుండి "ఆసరా" వరకు ప్రతి పథకం మహిళల ఆర్థిక పురోగతికేనని స్పష్టం చేశారు. మహిళలు కేవలం గృహిణులుగా పరిమితం కాకుండా, మెప్మా వంటి సంస్థల ద్వారా శిక్షణ పొంది స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ప్రతి ఇంట్లో ఆడబిడ్డ ఆనందంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. సమాజంలో మహిళలకు ఇచ్చే గౌరవమే ఆ దేశ అభివృద్ధికి కొలమానమని, బాపట్ల నియోజకవర్గంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో మహిళల సహకారం మరువలేనిదని, వారి సమస్యల పరిష్కారానికి, భద్రతకు తాము ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యుల సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా ఎస్పీ ఉమమహేశ్వర్, ఆర్డీఓ పి. గ్లోరియా, డి.యం. & హెచ్.ఓ. డాక్టర్ ఎస్. విజయమ్మ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు వేలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు

## మహిళల ఉజ్వల భవిష్యత్తుకు పెద్దపీట ..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 8; నేటి శుభోదయ :మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సఖి వన్ స్టాఫ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను శక్తివంతులుగా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. మహిళలకు రాజకీయంగా సమాన రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, దీపం పథకాల అమలు, ఆస్తిలో సమాన హక్కులు వంటి అనేక మహిళోద్దరణ సాధికార ఘట్టాల



ఆవిష్కరణ తెలుగుదేశం పార్టీ, చంద్రబాబుతోనే సాధ్యపడ్డాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచి మహిళ లోకానికి ఆర్థిక ఊతం ఇచ్చేలా ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా బ్యాంకు రుణాలు వంటి అనేక మైల్ స్టోన్ పథకాలను అమలు చేసి, చంద్రబాబు చరిత్ర సృష్టించారని చెప్పుకొచ్చారు. జిల్లా ప్రప్రథంగా నియోజకవర్గ స్థాయిలో సఖి వన్ స్టాఫ్ సెంటర్ ను మాచర్ల ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విజయవంతంగా ముందుకు సాగుతున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, కమిషన్ వేణుబాబు, ఎంపీడోవో ఫణీకుమార్ నాయక్, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, సీడీపీవో కృష్ణవేణి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ యువ నేత 'పెందుర్తి అభిరామ్'..

**- ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికి లక్షా పదివేల రూపాయల విరాళం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రమైన సీతానగరం గ్రామంలో కొలువైన గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల సందర్భంగా రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పెందుర్తి రామచంద్రరావు మనవడైన అభిరామ్ ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు అభిరామ్ కి ఘన స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికి అభిరామ్ లక్షా పదివేల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవంలో చంద్రబాబుది చెరగని ముద్ర..!

**న్యూటన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి**

మాచర్ల రూరల్: ఆర్ సి ఇన్చార్జి మార్చి 8; నేటి శుభోదయ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సాంకేతిక



విప్లవాన్ని తీసుకురావడంలో చంద్రబాబుది చెరగని ముద్ర అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారం మండల పరిధిలోని అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క సంతకంతో ఉమ్మడి ఏపీలో 250 ఇంజనీరింగ్ కళాశాలు నెలకొల్పపడ్డాయని, తద్వారా తెలుగురాష్ట్రాల యువత టెక్నికల్ ఎడ్యుకేషన్ ను అందిపుచ్చుకున్నారని వివరించారు. ఆ ఘనత దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే యువత పట్టుదలతో చదివితే విజయాలు తమ



సొంతమవుతాయని చెప్పారు. యువత ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థలను పెట్టుబడులకు ఆహ్వానిస్తుందన్నారు. గ్లోబల్ అవకాశాలను ఇంజనీరింగ్ యువత అందిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ లు నిరంతరం శ్రమిస్తూ.., ఎక్కడ రాజీపడటం లేదని వివరించారు. కృషి, సమయ పాలన, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల వ్యవస్థాపకులు రాజ్ శామల, సుబ్బరాజు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వసంతోత్సవం



పులిచెర్ల, మార్చి 8,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం ఉత్సవమూర్తులను పురవీధులలో వివాహరించారు. వసంతోత్సవం సందర్భంగా భక్తులు పసుపు నీళ్ళు చల్లుతూ చల్లుకుంటూ భక్తి భావం చాటారు అనంతరం చక్రస్నానం జరిపారు. ఉదయదారులుగా బ్రహ్మ బ్రాహ్మణులు సంఘం వారు. వ్యవహరించారు ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శించుకున్నారు.

## సాంకేతికత జోడిస్తేనే హరిత విప్లవం సాధ్యం.!

**కూటమి ప్రభుత్వంలో పండుగులా వ్యవసాయం..!**

**గిరిజన రైతులకు బాసటగా ఇక్రిశాట్..! పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ..!**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 8;నేటి శుభోదయ :వ్యవసానికి సాంకేతికత జోడిస్తేనే హరిత విప్లవం సాధ్యపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక వివిఎన్ గార్డెన్ నందు భారతీయ వరి పరిశోధన సంస్థ రాజేంద్ర నగర్, హైదరాబాద్ వారు, పల్నాడు వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక పథకం ద్వారా గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీపై బ్యాటరి స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి 800 మంది గిరిజన రైతులకు రూ. 40 లక్షలు విలువ చేసే బ్యాటరి స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలను అందజేశారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డ్రోన్ టెక్నాలజీ, డిప్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రైతు సాధికారిత కోసం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతోందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని గిరిజన రైతుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఇక్రిశాట్ శాస్త్రవేత్తలను, ప్రతినిధులను, వ్యవసాయ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

### కూటమి ప్రభుత్వంలో పండుగులా వ్యవసాయం..!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి రైతాంగం వ్యవసాయాన్ని ఒక పండుగ వాతావరణంలో సాగిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. అన్నదాత సుఖీభవతో రైతులకు రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నారని చెప్పారు. విత్తనాలు, ఎరువులు వంటివి ఎక్కడా కొరత రాకుండా ముందుస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 33 రకాల రైతు అనుబంధ సంక్షేమ పథకాలను రద్దు చేసి, రైతాంగాన్ని సర్వనాశనం చేశారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే వాటన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబు అమల్లోకి తీసుకొచ్చి ఆదుకున్నారని కొనియాడారు. అలానే గిరిజన రైతులకు పరికాలు అందజేయడంలో ఇక్రిశాట్ తో సంప్రదింపులు చేసి, సాయం అందించడం ప్రముఖ పాత్ర పోషిస్తున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు మాచర్ల నియోజకవర్గ గిరజన రైతులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్రిశాట్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎంబీబీ ప్రసాద్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎంఎస్ అనంత, శ్రీధర్, పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. జగ్గారావు, ఏడీ జగదీశ్వరరెడ్డి, ఐదు మండలాల ఏవోలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'ఈరోజు ప్రపంచాన్ని శాసించే స్థాయిలో వున్న మహిళా మణులకు జోహార్లు..!'

### - అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);అనాది కాలం నుంచి వంటింటికి మాత్రమే పరిమితమైన మహిళలు..ఈరోజు ప్రపంచాన్ని శాసిస్తున్నారని, అన్ని రంగాల్లోనూ మగవాళ్ళతో సమానంగా పురుషుల కన్నా ఎన్నో రెట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గంలో మాజీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి పేర్కొన్నారు. ఆదివారం రాజానగరం నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కోరుకొండలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి ఆధునిక యుగంలో చట్టసభల్లో మహిళలు తమ ప్రాతినిధ్యాన్ని సమర్థవంతంగా నిరూపించుకున్నారని, దేశ అభివృద్ధి లోనూ కీలకంగా ముందుకు సాగుతున్నారు. ఆకాశమంత సమున్నత వ్యక్తిత్వంతో.. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలలోనూ బలమైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారని వీరన్న చౌదరి పేర్కొన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలలోనూ మహిళలు.. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించడం.. ఈ శతాబ్దపు చరిత్రలో అద్భుతమైన విజయమన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ మహిళలందరికీ వీరన్న చౌదరి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తాం..

ఎంపీ డీకే అరుణమ్మ సమాజంలో మహిళల అభివృద్ధి కోసం తాము అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. శనివారము జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఉమారాజు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకుని వెళ్లారు. సమస్యల పరిష్కారం కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఉమా రాజు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రంగంలో కూడా మహిళలు ముందుండాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని, అలాగే నాకు కూడా బిజెపి పార్టీలో అవకాశం ఇవ్వడం వలన ఈరోజు దేవరకద్ర మున్సిపాలిటీలో నాలుగో వార్డు కౌన్సిలర్ గా గెలిచి మీ ముందు ఉన్నాను. రాజకీయాలలో ఎంపీడీకే అరుణమ్మ ని స్ఫూర్తిగా తీసుకొని నేను రాజకీయాలలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాను. అలాగే నాలుగో వార్డ్ లోని ప్రజా సమస్యలపై డీకే అరుణమ్మ కి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, గోపి జ్యోతి, పృథ్వి, మరియు వివిధ నియోజకవర్గాలలోని మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల నాయకులు

చేవెళ్ల : భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను ఈరోజు చేవెళ్ల నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గచ్చిబౌలిలోని కేటీఆర్ నివాసంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ కృష్ణ రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ళ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రామ గౌడ్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, తలారి యాదయ్య, కరుణాకర్ రెడ్డి, చాకలి కృష్ణ, హనుమంత్ రెడ్డి తదితరులు కేటీఆర్‌ను కలిసి పలు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చేవెళ్ల మండలంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి విషయాలపై కేటీఆర్‌తో సుదీర్ఘంగా మాట్లాడారు. కార్యకర్తలకు అండగా నిలబడి, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయాలని కేటీఆర్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన బెక్కెం వాసి పోతులపల్లి కమలాకర్

వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం, బెక్కెం (నేలబిల్కు) గ్రామానికి చెందిన రైతు బిడ్డ పోతులపల్లి కమలాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆయన రైతు దంపతులు పోతులపల్లి శ్రీరాములు ఈశ్వరమ్మ కుమారుడు."హై ఎఫిషియన్సీ పీవి పవర్ మేనేజ్‌మెంట్ విత్ ఫజ్జీ ఎంపీపీటీ అండ్ హెచ్‌టిఎఫ్‌బి కన్వర్టర్ ఫర్ డ్యూయల్ గ్రిడ్ ఇంటిగ్రేషన్ యూజింగ్ ట్యాబ్" అనే అంశంపై ఆయన పరిశోధన, చేసివిజయవంతంగా పూర్తి చేశారు.ఈ పరిశోధనను చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి) అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి. సురేష్ కుమార్ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ ) అసోసియేట్ ప్రొఫెసర్ డా. జె. ఉపేందర్ వారి పర్యవేక్షణలో పూర్తి చేశారు.పరిశోధన సమయంలో పర్యవేక్షకుల నుండి నిరంతర సాంకేతిక సహకారం, విలువైన సూచనలు మరియు ప్రోత్సాహం లభించిందని ఆయన తెలిపారు.అలాగే, ఈ పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుశీల మేడం, వైస్ ప్రిన్సిపల్ & బోస్ ప్రొఫెసర్ మంగు సార్, ప్రొఫెసర్ జి. మల్లేశం సార్, ప్రొఫెసర్ శిరీష మేడం తో పాటు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలోని అన్ని అధ్యాపకులు మరియు సహ పరిశోధకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తల్లిదండ్రుల ఆశీర్వాదాలు, కుటుంబ ప్రోత్సాహం మరియు తన అన్నయ్య పోతులపల్లి చంద్రశేఖర్ మార్గదర్శనం వల్ల ఈ విజయాన్ని సాధించగలిగినట్లు కమలాకర్ పేర్కొన్నారు. బెక్కెం ( నెలబిల్కు) గ్రామం నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా నిలిచిన ఆయనను గ్రామస్తులు, బంధువులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.

## షాబాద్ మండలం మన్మర్రి పాఠశాలల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక




షాబాద్ : షాబాద్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజు ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల మన్మర్రి లో గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య, గ్రామ కార్యదర్శి శివకుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాయులు మర్పల్లి అశోక్, ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత పారిశుద్ధ్యం పై ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బసప్ప మరియు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అందులో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం మార్చి పదిహేను తారీకు వరకు కొనసాగుతుందని, ఈ పది రోజుల్లో గ్రామాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత,పారిశుధ్యం, ప్రభుత్వ భవనాల సంరక్షణ,రికార్డుల సమగ్ర నిర్వహణ,పెండింగ్ ఫైల్ల పరిష్కారం,డిజిటల్ పాలన బలోపేతం వంటి అంశాలపై దృష్టి సాధించాలని తెలపడం జరిగింది. విద్యాశాఖ పాలన పరిధిలో పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రతలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, వంటశాలలు, కార్యాలయాలు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని త్రాగునీరు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ కార్మికులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పాఠశాల సిబ్బంది అందరూ రోజువారి కార్యక్రమాలను పాటించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దశరథ రెడ్డి, అంబర్ సింగ్, పరమేష్, సుదర్శన్, చంద్రయ్య, వెంకటమ్మ, శ్రీలత,చంద్రకళ, శ్యామలమ్మ, మల్లమ్మ, వెంకటయ్య, రాజలింగం, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు విశిష్ట అతిధిగా డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి

విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్)విస్సన్నపేట మండలంలోని పుట్రాల గ్రామ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏపీ స్టేట్ వైస్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ విస్సన్నపేట మండల కార్యదర్శి గాదె వెంకటేశ్వరరావు(జి వి అర్),హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రటర్ బిజెపి నాయకులు చెండిక వేణు బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా విస్సన్నపేట మండల తహసీల్దార్ శ్రీమతి లక్ష్మీ కళ్యాణి పాల్గొని సుమారు 70 మంది మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి(ఆంధ్రా సీతక్క)మాట్లాడుతూ మహిళా సాధికారత హక్కుల పరిరక్షణ గురించి







విపులంగా వివరించారు మానవ హక్కుల పరిరక్షణ కొరకు రెండు తెలుగురాష్ట్రాలలో అనేక ఉద్యమాలు చేస్తూ అలాగే మహిళల సమస్యలపై తమదైన గళం వినిపిస్తు బాల్యవివాహాల నిర్మూలన, బడి బయట విద్యార్థులను పాఠశాలలో చేర్పించటం, అనాథ పిల్లకు ఆశ్రమం ఏర్పాటు చేసి వృద్ధుల కొరకు ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి ఎందరికో ఆధారణ అందించి తమ జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేసిన మహా నారీమణి శ్రీమతి డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి ఈ రోజు జివిఅర్ వేణుబాబు ల ఆహ్వానం మేరకు విస్సన్నపేట మండలంలోని పుట్రాల వీరరాఘవాపురం గ్రామాలో మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పి కార్యక్రమ నిర్వాహకులు ఏర్పాటు చేసిన సుమారు 300 పై చిలుకు నూతన వస్త్రాల(శారీలు)ను మహిళలకు లక్ష్మీ కళ్యాణితో కలిసి పంపిణి చేయటం జరిగింది ఈ సందర్భంగా జ్ఞానసుందరికి, లక్ష్మీకల్యాణిలకు పూలబోకేలు అందించి సాలవాలతో చిరు సన్మానం చేయటం జరిగింది,కార్యక్రమానికి వివిధ హోదాలలో విచ్చేసిన మహిళా మణుల సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు,జివిఅర్ ఏర్పాటు చేసిన ఆతిథ్యం స్వీకరించి వీర రాఘవాపురంలో మహిళలకు చీరల పంపిణి చేయటం జరిగింది అనంతరం ఆ గ్రామంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తాను అని భరోసా ఇచ్చి వేణు బాబు సతీమణి కంటి ఆపరేషన్ చేయించుకున్నారు అని తెలిసి వారి గృహానికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని ఇవ్వటం జరిగింది, ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన జివిఅర్ మరియు వేణుబాబు లకు ఇరు గ్రామాల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీరంగపట్నంలో శివాలయం శిఖర ప్రతిష్ట, అన్నసమారాధన కార్యక్రమంలో

**'రామసేన' అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు'...**

**- శివాలయం పునఃనిర్మాణానికి లక్ష రూపాయలు,**

**అన్న సమారాధనకి 520 కిలోల బియ్యం విరాళం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శిఖర ప్రతిష్ట, మరియు అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారి దర్శించుకుని, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించి, మెమెంటో అందించారు. ఆలయ పునః నిర్మాణానికి లక్ష రూపాయలు, అన్నసమారాధన కార్యక్రమానికి 520 కిలోల బియ్యం విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, వీరాంజలి చింతల కన్నారావు, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, వీరబాబు, బుల్లబ్బాయి, నందూరి దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు..





## బాపట్ల జిల్లాలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి స్టాల్**

**మహిళల భద్రత, సాధికారత కల్పనకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్నది**

**మహిళలకు పటిష్ట భద్రత కల్పించేందుకు జిల్లాలో 5 శక్తి బృందాలను ఏర్పాటు చేశాం.**

జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపిఎస్ బాపట్ల నేటి శుభోదయ మార్చి 8 :మహిళల భద్రత, సాధికారత కల్పనకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకితభావంతో విధులు నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు తెలిపారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎమ్మెల్సీ శ్రీమతి పోతుల సునీత, బాపట్ల డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన "శక్తి స్టాల్" ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలకు రక్షణ కల్పించే శక్తి యాప్ వినియోగం, జిల్లాలో పనిచేస్తున్న 5 శక్తి బృందాల పనితీరు, శక్తి వాట్సాప్ నంబర్ వంటి వివరాలను స్టాల్ ద్వారా ప్రజలకు వివరించారు. మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన చీరాల వై.ఏ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు పి పావన శ్రియ, వి.శ్రీలత, వేమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్.లాస్య బహుమతులు అందుకున్నారు. అలాగే చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన రేపల్లె ఐ.ఆర్.ఇ.ఎఫ్ కళాశాల విద్యార్థినులు జి.మనీష, వి.లిఖిత, స్టూవర్టుపురంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి కె.కార్తీక్ లు జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా పురస్కారాలు స్వీకరించారు. వీటితో పాటు విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా పోలీస్ అధికారులు బాపట్ల టౌన్ ఎస్.ఐ షేక్ నస్రీన్, ఏ.ఆర్ విభాగంలోని ఆర్.ఎస్.ఐ ఎం.శ్రావ్య, శక్తి టీమ్ కానిస్టేబుల్ సిహెచ్. వెన్నెలలను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలకు, విద్యార్థినులకు, మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలిపారు. మహిళ లేనిదే సృష్టి లేదని, 1908లో న్యూయార్క్ వీధుల్లో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగా 1975లో ఐక్యరాజ్యసమితి అధికారిక ప్రకటనతో ప్రపంచవ్యాప్త పండుగగా మారిందని గుర్తుచేశారు. ప్రతి మహిళా చదువుకోవాలని, విజ్ఞానంతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని ఆకాంక్షించారు.మహిళల భద్రత, సాధికారత కోసం బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే మార్చి 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత వారోత్సవాలను నిర్వహించామన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ వారోత్సవాల్లో భాగంగా వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు, ఓపెన్ హౌస్, వైద్య శిబిరాలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "మహిళా హెల్ప్ డెస్క్" లను ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బంది పడే వారి కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్", 181 హెల్ప్ లైన్ నంబర్ అందుబాటులో ఉన్నాయన్నారు. సమస్యలు ఉన్నవారు నేరుగా 181 హెల్ప్ లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.జిల్లాలో 5 శక్తి బృందాలు నిరంతరం నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 1,078 ూరూ కాల్స్‌కు వేగంగా స్పందించి సహాయం అందించాయన్నారు. జిల్లాలో 25,507 మంది శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నారని, పోక్సో (ూజూూ) వంటి కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మహిళా సంబంధిత 13 కేసులలో నిందితులకు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. అందులో 3 లైఫ్, 20 సంవత్సరాలు, 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షలు ఉన్నాయన్నారు. మహిళలకు సురక్షితమైన సమాజాన్ని అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని, ఏ సమస్య ఉన్నా 24 గంటలూ పోలీసులను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.

# హిస్టరీ రిపీట్. టీ20 వరల్డ్ కప్ విజేత భారత్




మూడోసారి విశ్వవిజేతగా నిలిచిన ఇండియా.

20-2026 వరల్డ్ ఛాంపియన్స్ ఇండియా

ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి, ఛాంపియన్స్‌గా నిలిచిన ఇండియా

బ్యాటింగ్‌లో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివం దూబే.. బౌలింగ్‌లో బుమ్రా, అక్షర్ పటేల్ స్టార్ పెర్ఫార్మెన్స్

టీ20 ప్రపంచ కప్ మనదే.. చరిత్ర సృష్టించిన టీమ్ఇండియా

: డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. దీంతో మూడోసారి ట్రోఫీని దక్కించుకొని టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. మరే జట్టు కూడా మూడు టైటిళ్లను గెలుచుకోలేదు. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ తర్వాత భారత్‌కు కప్ అందించిన సారథిగా సూర్యకుమార్ యాదవ్ నిలిచాడు. ఆతిథ్య జట్టు స్వదేశంలో ట్రోఫీ గెలవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. సంజు శాంసన్ (89), ఇషాన్ కిషన్ (54), అభిషేక్ శర్మ (52) హాఫ్ సెంచరీలు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. టిమ్ సీఫెర్ట్ (52) టాప్ స్కోరర్. మిచెల్ శాంట్నర్ (43) రాణించాడు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. భారత బౌలర్లు సమష్టిగా రాణించి కివీస్‌ను కట్టడి చేశారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 4, అక్షర్ పటేల్ 3.. హార్దిక్ పాండ్య, వరుణ్, అభిషేక్ తలో వికెట్ తీశారు.



టీ20 వరల్డ్ కప్: భారత బౌలర్ల దెబ్బకు కివీస్ టాపార్డర్ కుదేల్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ పోరులో న్యూజిలాండ్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. టీమిండియా నిర్దేశించిన 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్.. భారత బౌలర్ల ధాటికి కకావికలమైంది. ముఖ్యంగా ఆ జట్టు టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఓపెనర్ ఫిన్ అలెన్ (9)ను అక్షర్ పటేల్ పెవిలియన్ చేర్చగా, స్టార్ బ్యాటర్ రచిన్ రవీంద్ర (1)ను బుమ్రా బోల్తా కొట్టించాడు. గ్లెన్ ఫిలిప్స్ (5), మార్క్ చాప్‌మన్ (3) కూడా పూర్తిగా నిరాశపరిచారు. వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ మాత్రం భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి కేవలం 26 బంతుల్లోనే 5 సిక్సర్లతో 52 పరుగులు చేసి అర్ధశతకం సాధించాడు. అయితే వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో సీఫెర్ట్ కూడా అవుట్ కావడంతో న్యూజిలాండ్ కోలుకోలేకపోయింది. ప్రస్తుతం 9.4 ఓవర్లలో 87 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. క్రీజులో డారిల్ మిచెల్, సాంట్నర్ ఉన్నారు.



ఆఖరి ఓవర్లో దూబే శివతాండవం... టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ కొండంత స్కోరు

అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా ఇన్నింగ్స్ చివర్లో, ఆఖరి ఓవర్లలో భారత బ్యాటర్ శివమ్ దూబే సృష్టించిన విధ్వంసం టీమిండియా అభిమానులను అలరించింది. స్లాగ్ ఓవర్లలో పరుగులు వేగం తగ్గిందనుకున్న దశలో... కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డ దూబే, భారత స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 8 బంతులు మాత్రమే ఎదుర్కొన్న దూబే.. 3 ఫోర్లు, 2 భారీ సిక్సర్లతో ఏకంగా 26 పరుగులు రాబట్టి నాటౌట్‌గా నిలిచాడు. అతనికి తోడుగా తిలక్ వర్మ (8 నాటౌట్) నిలవడంతో, నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. చివరి ఓవర్లో దూబే చేసిన హిట్టింగ్ భారత శిబిరంలో ఫైనల్ జోష్‌ను నింపింది. జిమ్మీ నీషామ్ విసిరిన ఆ ఓవర్లో దూబే 2 సిక్సులు, 3 ఫోర్లతో 24 పరుగులు సాధించాడు.

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు కళ్ళు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కివీస్ బౌలర్లను ఆడుకున్నారు. అభిషేక్ శర్మ కేవలం 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు వేగంతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. పవర్ ప్లేలో వీరిద్దరూ పోటీపడి పరుగులు చేయడంతో స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. మరోవైపు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ క్లాస్, మాస్ ఇన్నింగ్స్ ఆడాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి సెంచరీకి చేరువలో ఔటయ్యాడు. అభిషేక్ ఔటయ్యాక వచ్చిన ఇషాన్ కిషన్ (54 పరుగులు, 25 బంతుల్లో) కూడా దూకుడుగా ఆడటంతో భారత్ భారీ స్కోరు దిశగా సాగింది.



అయితే, ఇన్నింగ్స్ 15, 16 ఓవర్ల మధ్యలో న్యూజిలాండ్ బౌలర్ జేమ్స్ నీషమ్ మ్యాచ్‌ను మలుపు తిప్పే ప్రయత్నం చేశాడు. వరుస విరామాల్లో కుదురుకున్న సంజు శాంసన్, ఇషాన్ కిషన్‌లను పెవిలియన్ చేర్చడమే కాకుండా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను డకౌట్ చేసి భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ దశలో స్కోరు వేగం తగ్గుతుందేమో అనిపించినా.. హార్దిక్ పాండ్యా (18) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. చివరలో శివమ్ దూబే తనదైన శైలిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చి కివీస్ బౌలర్ల ఆశలపై నీళ్లు చల్లాడు. న్యూజిలాండ్ బౌలర్లలో జేమ్స్ నీషమ్ 3 వికెట్లు తీయగా, మ్యాట్ హెన్రీ, రచిన్ రవీంద్ర తలో వికెట్ దక్కించుకున్నారు. వరల్డ్ కప్ గెలవాలంటే న్యూజిలాండ్ ఇప్పుడు 256 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.

# రక్తపోటు ఉన్నవారు ఏయే ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..?

మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది రక్తపోటు బారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఈ సమస్య బారిన ఎక్కువగా పడుతున్నారు. ఒక్కసారి రక్తపోటు సంబంధిత మాత్రలు వాడడం మొదలు పెడితే వాటిని జీవితాంతం వాడాల్సిందే. అలాగే రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్ లు వచ్చే అవకాశాలను పెంచుతుంది. కనుక రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు ఈ సమస్య బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవాలి. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల రక్తపోటును సులభంగా తిప్పికొట్టవచ్చు. అలాగే ఈ మార్పులు రక్తపోటు బారిన పడకుండా కాపాడడంలో కూడా ఎంతో సహాయపడతాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిలో చేసుకోదగిన మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### పొటాషియం ఉండే ఆహారాలు..

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. రోజూ 30 నుండి 40 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు స్థాయిలు అదుపులో ఉండాలంటే శరీర బరువు అదుపులో ఉండడం కూడా చాలా ముఖ్యం. కనుక క్రాష్ డైట్స్ వంటి వాటితో కాకుండా ఆరోగ్యంగా బరువు తగ్గేలా చూసుకోవాలి. అలాగే చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న ఆహారాలను కూడా తీసుకోవడం తగ్గించాలి. దీని వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు అరటిపండ్లు, చేపలు, పాలు, చిలగడదుంపలు వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తపోటును తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. అయితే మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారు మాత్రం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.


### గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్..

అలాగే ఉప్పును తీసుకోవడం తగ్గించాలి. ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల కొందరిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటును పెంచుతాయి. కనుక వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది. ధూమపానం కారణంగా కూడా రక్తపోటు పెరుగుతుంది. ధూమపానాన్ని మానేయడం వల్ల హృదయనాళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా రక్తపోటు స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటుకు కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. కనుక ఒత్తిడి దరి చేరకుండా చూసుకోవాలి. యోగా, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అలాగే డార్క్ చాక్లెట్ కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ లో 60 శాతం కోకో ఉండేలా చూసుకోవాలి. గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్ వంటివి కూడా రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. అల్లం తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి తెలిసిందే. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు రక్తపోటును తగ్గించడంలో కూడా అల్లం సహాయపడుతుంది.

### మెగ్నీషియం ఉండే ఆహారాలు..

నిద్రలేమి కూడా రక్తపోటును పెంచుతుంది. కనుక రోజూ 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్ర పోయేలా చూసుకోవాలి. పచ్చి వెల్లుల్లిని లేదా వెల్లుల్లి పొడి తీసుకోవడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు గుడ్లు, గింజలు, శనగలు వంటి ఆహారాలు కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఆల్కహాల్ ను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కూరగాయలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్లు, చికెన్, తృణ ధాన్యాలు వంటి ఆహారాలు మెగ్నీషియంను కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. బెర్రీ జాతికి చెందిన పండ్లల్లో పాలీఫినాల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉండడంతో పాటు హృదయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తగిన ఆహారాలను తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు రక్తపోటు బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ చిట్కాలను పాటించినప్పటికి రక్తపోటు అదుపులో ఉండకపోతే వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఏఐ వల్ల భారీగా ఉద్యోగాలేమీ పోలేదు




న్యూఢిల్లీ: కృత్రిమ మేధతో భారీ సంఖ్యలో ఉద్యోగాలేమీ పోలేదని ఏఐ సంస్థ ఆంత్రోపిక్ ఒక నివేదికలో వెల్లడించింది. దీని వల్ల టెక్నాలజీ నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాల్లో యువ ఉద్యోగుల నియామకాలు మాత్రమే నెమ్మదించిన సంకేతాలు కనిపిస్తున్నాయని వివరించింది. ఏఐ సామర్థ్యం కొండంత ఉన్నప్పటికీ, ప్రస్తుతం వినియోగించుకుంటున్నది గోరంతేనని పేర్కొంది. కోడింగ్, ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్, అనాలిసిస్, రొటీన్ డిజిటల్ విధులను నిర్వర్తించే వైట్ కాలర్ ఉద్యోగాల్లో ఏఐ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపింది.

**యువ వర్కర్ల నియామకాలు మాత్రమే తగ్గాయి**
**కృత్రిమ మేధతో ప్రోగ్రామర్లు, అనలిస్ట్ కొలువులకు రిస్క్?కలు**
**వంటవాళ్లు, మెకానిక్‌ల ఉద్యోగాలు సేఫ్**
**ఆంత్రోపిక్ నివేదిక**

కంప్యూటర్ ప్రోగ్రామర్లు, కస్టమర్ సర్వీస్ రిప్రజెంటేటివ్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మార్కెట్ రీసెర్చ్ అనలిస్టులు, ఫైనాన్షియల్..ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్టుల్లాంటి ఉద్యోగ విధులను ఆటోమేట్ చేసేందుకు భారీగా అవకాశాలు ఉన్నందున, ఆయా ఉద్యోగాలకు రిస్క్?కలు ఉంటాయని నివేదిక తెలిపింది. మరోవైపు, వంటవాళ్లు, మోటార్‌సైకిల్ మెకానిక్‌లు, లైఫ్‌గార్డ్‌లు, బార్‌టెండర్లు, డ్రెస్సింగ్ రూమ్ అటెండెంట్స్‌లాంటి మాన్యువల్ సామర్థ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలకు ఢోకా ఉండదని పేర్కొంది. అమెరికా లేబర్ స్టాటిస్టిక్స్ బ్యూరో డేటా ప్రకారం 2022 ఆఖరు నుంచి టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉండే విభాగాల్లో యువ ఉద్యోగుల నియామకాలు మాత్రమే తగ్గినట్లు తెలుస్తోందని వివరించింది. ఏఐతో భారీగా ఉద్యోగాల్లో కోత పడుతోందంటూ ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆంత్రోపిక్ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది.

# 40 ఏళ్లు దాటిన వారు రోజూ ఈ పోషకాలు అందేలా చూసుకోవాలి.. ఎంతో మేలు జరుగుతుంది..




జీవితంలో 40 ఏళ్లు పూర్తి కావడం ఆరోగ్యపరంగా ఒక ముఖ్యమైన దశగా చెప్పవచ్చు. 40 ఏళ్ల తరువాత ఆరోగ్య సమస్యలు ఒక్కొక్కటిగా వస్తూ ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలు బలహీనంగా మారడం, రక్తపోటు, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఈ దశలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. 40 ఏళ్లు దాటిన తరువాత జీవిత వేగాన్ని తగ్గించాల్సిన అవసరం ఏమాత్రం లేదు. సరైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సరిపోతుంది. ఈ వయసులో శరీరానికి అవసరమయ్యే ముఖ్యమైన పోషకాలు, సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటిస్తే అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. 40 ఏళ్ల వయసులో ఎటువంటి సప్లిమెంట్స్ ను, పోషకాలను తీసుకోవాలో.. వైద్యులు వీటి గురించి ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.


### విటమిన్ బి12, విటమిన్ డి3..

వయసు పెరిగే కొద్ది విటమిన్ బి12 శోషణ తగ్గుతుంది. విటమిన్ బి12 సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎర్రరక్తకణాల ఉత్పత్తి మెరుగుపడుతుంది. శక్తి స్థాయిలు నిల్వ ఉంటాయి. వయసు పైబడే కొద్ది శరీరంలో వాపు పెరుగుతుంది. కనుక ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, కంటి ఆరోగ్యం మెరుగుపడతాయి. అలాగే 40 ఏళ్ల తరువాత ఎముకల ధృడత్వం తగ్గడం ప్రారంభమవుతుంది. కనుక తగినంత క్యాల్షియం ఉండే ఆహారాలను లేదా సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. దీని వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు విరిగే ప్రమాదం తగ్గుతుంది. 40 ఏళ్ల తరువాత విటమిన్ డి3 లోపం సాధారణంగా కనిపిస్తుంది. కనుక విటమిన్ డి3 సప్లిమెంట్స్ ను తీసుకునే ప్రయత్నం చేయాలి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. ఎముకలు, కండరాలు బలంగా తయారవ్వడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

### పొటాషియం, జింక్..

గుండె, కండరాల పనితీరుకు పొటాషియం సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల సంకేతాలు సరిగ్గా పని చేస్తాయి. అదే విధంగా వయసు పెరిగే కొద్ది శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, గాయాలు నయం అయ్యే సామర్థ్యం తగ్గడం జరుగుతుంది. కనుక జింక్ సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల వాపులు తగ్గడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు, నరాల పనితీరుకు మెగ్నీషియం చాలా అవసరం. మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కణాలను రక్షించడానికి, థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సెలీనియం చాలా అవసరం. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ విధంగా శరీర ఆరోగ్యాన్ని బట్టి తగిన సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటించడం వల్ల 40 ఏళ్లు దాటిన తరువాత కూడా ఉత్సాహంగా పని చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే





## తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్

## రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి

## పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా

## తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి

బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు.

తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు.

మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.

# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!






ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార. అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం. ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

# రకుల్ ప్రీత్ సింగ్ వేగం అక్కడా తగ్గిందే!





-స్పైడర్- రిలీజ్ ముందు వరకూ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఎంత బిజీగా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు తెలుగు అవకాశాలు అందుకుంది. కానీ -స్పైడర్- రిలీజ్ అనంతరం సీన్ మారింది. అప్పటి నుంచి అవకాశాలు తగ్గాయి. అలాగని పూర్తిగా అవకాశాలే లేకుండా పోలేదు. ఏదో సినిమాలో ఛాన్స్ అందుకుని టచ్ లో ఉండేది. కానీ బాలీవుడ్ లో రీలాంచ్ అయిన తర్వాత మాత్రం తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. ఆ సమయంలో వచ్చిన టాలీవుడ్ అవకాశాలు కూడా కాదంది. కానీ అనూహ్యంగా బాలీవుడ్ అవకాశాలతో బిజీ అయింది. ఎంతలా అంటే ఊపిరి సలపనంతగా సినిమాలు చేసింది. ఇదే సమయంలో వరుసగా కోలీవుడ్ లో కూడా అవకాశాలు ఊపందుకున్నాయి. దీంతో తమిళ, హిందీ భాషల్ని బ్యాలెన్స్ చేసి కెరీర్ ని ముందుకు తీసుకెళ్లింది. దాదాపు కెరీర్ మొత్తంలో ఇప్పటి వరకూ 18 హిందీ సినిమాలు చేసింది. -యారియాన్- బాలీవుడ్ అరంగేట్రం చేసింది. అటుపై -అయ్యారీ-, - దే దే ప్యార్ దే- లో నటించింది. ఈ సినిమా అమ్మడికి బాలీవుడ్ లో మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం -మర్జావాన్-, -షిమ్లా మిర్చి-, -సర్దార్ కా గ్రాండ్‌సన్,- అటాక్: పార్ట్ 1-, -రన్‌వే 34-, -కట్‌పుట్లీ-, -డాక్టర్ జి,- -థాంక్ గాడ్-, -ఛత్రీవాలీ-, -ఐ లవ్ యు-, -హిందుస్థానీ 2-, - మేరే హస్బెండ్ కీ బీవీ- , -దే దే ప్యార్ దే 2- లో నటించింది. అయితే బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ వేగం బాగా తగ్గింది. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఉంది. -పతి పత్నీ ఔర్ వో 2- లో నటిస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ప్రాజెక్టులు వేటికి అమ్మడు సైన్ చేసింది లేదు. ఈ సినిమా కూడా గత ఏడాది కమిట్ అయిన చిత్రం. కొత్త ఏడాదిలో ఎలాంటి కథలు విన్నట్లు బాలీవుడ్ లో ప్రచారం కూడా జరగలేదు. దీంతో ఉత్తరాదిన రకుల్ హవా తగ్గిందా? అన్న ప్రచారం ఊపందుకుంది. అటు భర్త జాకీ భగ్నానీ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో పూజ ఎంటర్ టైన్ మెంట్స్ నష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఉన్న ఆస్తులు కూడా అమ్మాల్సి వచ్చింది. ఈ సమయంలో రకుల్ సినిమాలు కొంత కాలం పాటు ఫ్యామిలీకి అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆమెకు అవకాశాలు తగ్గడం మరింత ప్రతికూల పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది.

# పెరగనున్న కిచెన్ బడ్జెట్..

## గ్యాస్ బండ మాత్రమే కాదు వంటనూనె ధరలు కూడా మండే అవకాశం..?






అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అరేబియా సముద్రంలో అత్యంత కీలకమైనటువంటి సముద్ర మార్గాల్లో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో నౌకలు నడవడం లేదు. . దీంతో తాజాగా ప్రపంచ సరఫరా వాణిజ్యం పైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు ఇప్పుడు వంట నూనెల ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావంతో ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. దీనివల్ల భారత్ దిగుమతి చేసుకునే అనేక వస్తువులు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. ఇందులో వంటనూనెను ప్రత్యేకంగా చెప్పవచ్చు. మనదేశంలో సన్ ఫ్లవర్ నూనె ఎక్కువగా మధ్య ఆసియా, ఉక్రెయిన్, తూర్పు యూరప్ దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి అవుతుంది. ముఖ్యంగా అరేబియా సముద్రం ద్వారా మాత్రమే ఈ సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. తాజా యుద్ధ వాతావరణం నేపథ్యంలో నౌకలు తిరిగే మార్గాలు మూసివేశారు. ఫలితంగా వంటనూనెల ధరలు దేశీయ మార్కెట్లో భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వంట నూనెల్లో ఎక్కువగా వాడేది సన్ ఫ్లవర్ నూనె దీని ధర ప్రస్తుతం గడచిన వారంలో 20 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం సన్ ఫ్లవర్ నూనె ధర 150 రూపాయల నుంచి 170 రూపాయలకు చేరుకుంది. అదే సమయంలో పామాయిల్ ధర కూడా ఒక లీటర్ పైన 20 రూపాయలు పెరిగింది.

రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది అని చెప్పవచ్చు. మన దేశం నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే వస్తువుల విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే ఆహార వస్తువులు భారతదేశానికి చెందిన ప్రముఖ నౌకాశ్రయాలలో నిలిచిపోయాయి, దీని ప్రత్యక్ష ప్రభావం అటు మాంసం పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు, పౌల్ట్రీ పరిశ్రమ, అలాగే పలు ఇంజనీరింగ్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, వస్త్ర పరిశ్రమ పైన నేరుగా ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. మన దేశానికి చెందిన ఫార్మా రంగానికి కూడా గల్ఫ్ దేశాలు అతిపెద్ద మార్కెట్ అని చెప్పవచ్చు. ఇరాన్ అమెరికా యుద్ధం కారణంగా దీని ప్రభావం స్పష్టంగా ఫార్మా రంగం పైన కూడా కనిపిస్తోంది.

# జక్కన్న 'వారణాసి'.. ఫస్ట్ ఇండియన్ మూవీ అవుతుందా?



దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న వారణాసి మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా రూపొందుతుందని తెలుస్తోంది. తాజాగా వారణాసి.. ఓ విషయంలో ఫస్ట్ ఇండియన్ మూవీగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి వారణాసిపై మంచి అంచనాలు నెలకొనగా.. థియేట్రికల్ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది సినిమా రిలీజ్ కానుండగా.. ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం. ఓవర్సీస్ రైట్స్ కోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దాదాపు రూ.160 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ాశ్రీంశీ అందులో నిజమెంతో తెలియదు కానీ.. నెట్టింట ప్రచారం మాత్రం జరుగుతోంది. ఒకవేళ ఆ డీల్ ఖరారైతే, ఓవర్సీస్ రైట్స్ రూపంలోనే అంత భారీ మొత్తాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డు సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ఇంకా ఓవర్సీస్ రైట్స్ ఆఫర్ పై వారణాసి మేకర్స్ డిసైడ్ అవ్వలేదని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఒక సినిమాపై ఆసక్తి పెరగడానికి ట్రైలర్ లేదా టీజర్ కారణమవుతుంది. కానీ వారణాసి విషయంలో మాత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలతోనే భారీ చర్చ మొదలైంది. దర్శకుడు రాజమౌళి తన ప్రత్యేక శైలిలో కథ రేంజ్ తో పాటు సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్ ను రూపొందించడంతో ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఓవర్సీస్ భారీ ఆఫర్ కు ఆ గ్లింప్సే కారణమని చెప్పాలి. ఇక సినిమా విషయానికొస్తే.. ఫాంటసీ మైథలాజికల్ జోనర్ లో తెరకెక్కుతున్న మూవీలో మహేష్ బాబు భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. ముఖ్యంగా ఆయన రాముడి రూపంలో కనిపించే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇది మహేష్ కెరీర్ లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఆయనతోపాటు బాలీవుడ్ స్టార్ హీరో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మందాకినిగా కనిపించనున్నారు. మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కథ, విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారణాసి చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ పెట్టుకున్నారు. ముఖ్యంగా 120కి పైగా దేశాల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .